# ముగ్గురు మిత్రులు

ట్రామ్‌లైన్ పక్కనే ఉంది వాళ్ళగది. ట్రామ్ నడిచినప్పుడల్లా వాళ్ళున్న మేడ దడదడ అదురుతుంది. అయినా వాళ్ళుముగ్గురూ ట్రామ్ చప్పుడు సంగతి మరిచి పోయారు. అసలు ఆ చప్పుడు లేకపోతే వాళ్ళకు తోచదు.

రాజు కవి. ప్రస్తుతం ఒక బ్యాంకిలో గుమస్తా. జీతం సరిపోదనే కారణంచేత భార్యను పుట్టింట వుంచి నాతిగల బ్రహ్మచర్యంన్ని నడుపు తున్నాడు. కాంతారావు గాయకుడు. ప్రకాశం చిత్రకారుడు. ఇద్దరూ బ్రహ్మ చారులు మామూలుగా గుమస్తా ఉద్యోగాల్లో పడితే తమశక్తి సామర్థ్యాలు నన్నగిల్లిపోతాయని పట్నంలో కళారాధన చేసి వలుకుబడి బంగారము కూడ బెడదామనే ఆశయంతో చదువు పూర్తికాగానే పట్నం చేరారు. ప్రకాశం సినిమా వాళ్ళకీ, పత్రికల వాళ్ళకీ, బొమ్మలు గీసి అప్పుడప్పుడు. కొద్దికొద్దిగా డబ్బు సంపాదిస్తుంటాడు. కాంత ఇంకా ఆర్జన మొదలు పెట్టలేదు. అతను సినీమాలలో ఎట్లాగో అడుగుపెట్టి ఆ రంగంలో అఖండుడు కావాలని ప్రయ స్తిత్నిన్నాడు. అప్పుడప్పుడు రేడియో నాటకాలలో పాల్గొనేటంతవరకు అతని ప్రయత్నాలు ఫలించాయి. ముగ్గురి ఆర్జనా మూడుచేత భాగించి కాలక్షేపం చేస్తున్నారు.

రాజు బ్యాంకు నించి ట్రాముదిగి దడదడ మేడమెట్లు ఎక్కాడు. దబ దబ తలుపు కొట్టాడు. అబ్బ సరిగా తను వచ్చేసరికి తలుపు వేసి వుంటుంది. మళ్ళీ తలుపు కొటాడు. ప్రకాశం ఏం చేస్తున్నాడు?

"ఉండరా, కాస్త గుర్రాన్ని కట్టెయి.

"తియ్యరాతలుపు. ఎంత సేపని?"

ప్రకాశం తలుపు తెరిచాడు. స్నానంచేసి తడితువ్వాలు మట్టపెట్టు కున్నాడు.

"నీళ్ళ గదిలో ఉన్నానురా. అంత తొందర పడితే ఎట్లాగరా!

రాజు నీరసంగా పరుపుమట్టమీద పీపు వాల్చి నిట్టూర్చాడు.

ఏమిట్రా! గదంతా ఇల్లావుంది? ఈ పేళ దాసీ రాలేదా?"

"వొచ్చింది. కాంత ఎవళ్ళనో తీసుకొచ్చాడు. వాళ్ళంతా తాలోక పది సిగరెట్లు కాల్చి ఆ తాలూకు బూడిద, పీకలు పదిలంగా గదిలో పారేశారు."

"సినీమా వాళ్ళా?"

"మరే"

"ఆ బొమ్మకి నమూనాలు గీశావా?"

"రంగులయిపోయాయిరా. డబ్బు లేదు. పన్నెండయాయి. ముప్ఫయి నమూనాలు గియ్యాలి."

"మంచిపనే. రేపు డబ్బివ్వకపోతే కిందున్న పేదరాశి పెద్దమ్మ మన్ని వెళ్ళగొడుతుంది".

"పేదరాశి పెద్దమ్మ మన్ని ఎవరినన్నా పెంచుకుని తన ఏకైక పుత్రిక నిచ్చి పెళ్ళి చేస్తే ఎంత బాగుంటుంది?"

"చాలా బాగుంటుంది. అయితే ఎవరిని?"

"నీకు పెళ్ళయిపోయింది. అంచేత వీల్లేదు."

"అదేం ముక్క? హిందూ ధర్మశాస్త్రం ప్రకారం ఎంత మందినైనా పెళ్ళాడవచ్చు."

దబదబ మేడమెట్లు చప్పుడయ్యాయి. గుమ్మంలో బొడిగుండు చేయించుకున్న నవ యువకుడొకడు నిలబడ్డాడు. ఇద్దరూ నోటమాట రాక తెల్లబోయి చూశారు. కాంతారావు చిరునవ్వు నవ్వాడు.

"ఏమిట్రా ఆ బోడిగుండు?"

కాంతారావు ఏడుపు నటిస్తూ అన్నాడు. "మానాన్న చచ్చిపోయాడురా

"మూడేళ్ళయి మీ నాన్న చచ్చిపోతే ఇప్పుడిటీఃచేమి"

"అప్పుడు గుండు చేయించుకోలేదు. ఇప్పుడు చేయించుకున్నాను"

ప్రకాశం కొంచెం పసికట్టి చిరునవ్వుతో అన్నాడు ః "శరేగాని ఎంత ఆదాయం ?"

"పసికట్టాడురోయి మనవాడు. ఇందులో నీకేమీలేదబ్బాయి. రంగులు గింగులు నాకేమీ సంబంధం లేదు."

రాజు అమాయకంగా అడిగాడు. ఆదాయం ఏమిటిరా?"

"బుర్ర బ్యాంకులో పెట్టిరా, తెలుస్తుంది. శ్రీ కాంతారావుగారు . ఈ దినం ఒక సినిమాలో నటించాడు ఆదాయం సంగతి తరువాత చెపుతాను

దాసీ మనిషి దబదబ నడుస్తూ వచ్చి గుమ్మంలో నిలబడింది. కాంతారావు కొంచెం సిగ్గుపడ్డాడు. ఆమె అతని వేషం చూపి పక్కకు తిరిగి చిరునవ్వు నవ్వుకొంది ప్రకాశం అన్నాడు. "తాయీ ! గది పెరుకు !"

అందరూ ఇవతలికి వచ్చి నిలబడ్డారు. తాయి గది తుడుస్తోంది కాంతారావు గోడని ఆనుకొని రోడ్డువేపు చూస్తూ అన్నాడు ః "తాయికి నీమీద ప్రేమ యేర్పడిందని నా అనుమానం."

"నీ మొహం ! అడిగిచూడు" అన్నాడు ప్రకాశం

"కాని మంచి వంపులు గల శరీరం. పెద్ద చిత్రకారుడినంటావు

నే నయితే ఈపాటికి ఆమె బొమ్మలు కొన్ని వందలు గీసే వుందును. నే నల్లాంటి నీచస్త్రీనే పెళ్ళాడి ఆదర్శ జీవితం గడుపుతాను చూస్తూండండి !"

"సరేగాని నాకో మూడు రూపాయలు ఇయ్యి. రంగులు కొనుక్కోవాలి"

నోరుమూయ్యి అప్రస్తుత ప్రసంగం చెయ్యకు. దాసీని గురించి మాట్లాడుతున్నాం ఆవిషయం పూర్తికానీ.

అది అనతం సోదరా!

రాజు మేడమెట్ల ప్రక్కని పొట్టిగోడ మీద అనుకొని విషాదంగా పరధ్యానంగా చూస్తున్నాడు. కాంతరావు భుజంమీద తట్టాడు ఏరాఅట్లవున్నావు

"తల దిమ్ముగా వుందిరా"

"కారణం ?"

మామూలే బ్యాంకు పనితో నాకు మతిపోతుందిరా ఈవేళ గడియారం కేసి చూశా. మధ్యాహ్నం మూడుగంటలకి ఈవేళ పనంత అయిపోతుందిగదా అనుకుంటు చుస్తూంటే ఇంతలోకే లొరెట్టా యంగ్ జ్ఞాపకం వచ్చింది మినర్వా లో ఏదో పిక్చరుందా జ్ఞాపకం అమె చెక్కిళ్ళు చాలమృదువుగా ఉంటాయని ఆలోచన తట్టింది. దాంతో డే బుక్‌లో అంకె తప్పింది చచ్చాను దాంతో

అందరూ లొపలికి పొయి కూర్చున్నారు కాంతరావు అన్నాడు "రాజా నీ తమిళ భాషా పాండిత్యం వుపయెగించి మన దాసీ అపరంజి చేత అర్ధణ పాలు తెప్పించు టీ కాచుకుందాం."

"తాయి ఒరు అరేణ పాలు కొండా."

"అరేణాకు కుడుకొమంటారాసామీ." అంది తాయి.

"అణాకి ఇస్తున్నారా. అందులో నగం పొయ్యమను" అన్నాడు కాంతారావు.

"పాకరేం" అంది తాయి అనుమానంగా ఒకగ్లాసు అర్ధణకాసు పట్టుకు వెళ్ళింది.

ముగ్గురూ కాళ్ళు సాచుకుపడుకున్నారు బరువుగానిరాశగా ఇంటికప్పు వైపు చూస్తు ఆలోచిస్తున్నారు రాజ అన్నాడు, మా ఆవిడ ఈవేళ ఉత్తరం వ్రాసింది

"ఇంక తను పుట్టింటి దగ్గర వుండ లేదట" ఒక వారం రోజులు నా ఉత్తరం కొనం చూసి జవాబు రాకపోతే ఈవూరు ఒకత్తి వచ్చేస్తుందట"

కాంత, ప్రకాశం నిట్టూర్చారు.

"నా సంపాదన వందలూ వేలూ అనుకుంటోంది గావును. నా కసలు ఈ బ్యాంకు ఉద్యోగంతో మతి పోతోంది."

కాంతారావు మాట్లాడకుండా స్టౌ అంటించి నీళ్లు పెట్టాడు. ప్రకాశం అన్నాడు: "నేను కూడా ఏదైనా ఓ పాతిక రూపాయలు ఉద్యోగం చూసు కొంటానురా. ఇలా ఒక్కరోజు కూడా గడపలేం. వెధవ చిత్రకళ నేను చూడకపోతే చచ్చిపోదులే."

కాంతారావు ఒక్క క్షణం ఆలోచించి అన్నాడు: "ఈ వేళ ఒక ఎక్స్ట్రా పాత్ర వెయ్యమన్నారు. వేశాను. పదిరూపాయలు ఇచ్చారు."

"అయితే గుండు చేయించుకున్నా వెందుకు?" క్షవరపు ఖర్చు తగ్గించే ఆర్థిక సూత్రం కాదుగదా?" అన్నాడు ప్రకాశం.

"ఒక సన్యాసి వేషం వెయ్యాలి. సన్యాసికి గెడ్డం ఉంటుందని కొందరన్నారు. మా డైరెక్టరు బౌద్ధ సన్యాసికి అసలు జుట్టు ఉండదని నిర్ణ యించారు. సరే ఒప్పుకున్నాను. ఒక పది గజాలమేర పావుగంట నడుస్తూ ఒక పాట పాడాను."

ప్రకాశం ఆశగా "ఏదిరా, ఆ పాట?"

"టీ అవనియ్యి. అది సొంతంగా వర్ణించాలి."

మళ్ళీ దిగులుగా ముగ్గురూ కూర్చున్నారు. దాసీ పాలు తెచ్చింది కాంత అన్నాడు: "ఆహా! మన దాసీ అద్భుత వ్యక్తి. అందరూ ఆమెకు ధన్యవాదాలు అర్పించండి"

"ఎవరి మనస్సుల్లో వాళ్ళు అర్పించుకుంటే మంచిది. దానికి ఆ సంగతి తెలిసేటట్టు అర్పిస్తే అది చీపురు పుచ్చుకోవమ్ము." అన్నాడు

ప్రకాశం.

రాజు స్నానానికి పోయాడు. దాసీ పైపు దగ్గర చెంబులు తోమడానికి వెళ్ళింది. కాంతారావు టీ తయారు చేస్తూ అన్నాడు: "మన మన్నీ గాలిలో మేడలు కడతాం. ఒక్కొక్కప్పుడు మనం ఉత్త వెర్రిబాగుల వాళ్లమని పిస్తుంది. బి. ఏ. అవటంతోనే ఏదో ఉద్యోగం చూసుకున్నవాడు మనకంటే వెయ్యిరెట్లు తెలివయినవాడు. మనం ఏదో పొడిచేస్తామనుకుంటాం. చివరికి అయిదేళ్లు అటూ ఇటూ కాకుండా తిరిగి, మళ్ళీ గుమాస్తాగిరీకి తంటాలు పడతాం. మనం చచ్చు దద్దమ్మలం మనం ఏదో కళాసేవ చేస్తున్నామనుకుంటాం. పొట్టిది. మన కసలు దార్ఢ్యం లేదు."

"రాజు స్నానం చేసి బట్టలు వేసుకుంటున్నాడు. కాంతారావు టీ కప్పుల్లో పోశాడు. ముగ్గురూ టీ తాగారు. టీ తాగిన తరువాత ప్రకాశం కొంచెం హుషారుగా అన్నాడు." ఏదిరా, నీ పాట?

"రాజు ఈ వేళ బొత్తిగా మనస్సు పాడుచేశాడురా.... సోదరులారా వినుడు; నేను గుండు చేయించుకున్నానంటే ఊరికే పదియాపాయల కోసం అనుకుంటున్నారా? కాదు! సినీమా రంగంలో అడుగుపెట్టాను. చూసుకోండి. ఇంకో ఆరుమాసాల్లో నేను కథానాయకుడి పాత్ర వెయ్యలేకపోతేను"

"సరేలే. ఆ పాట పాడు!"

"సందర్భం మీకు ముందు చెపుతాను. మా డైరెక్టరు అన్నముక్కతో చెపుతాను.

"పంతులూ! అనాడు నన్ను. చూడు! నువ్వు పనికొస్తావు. ఇది బాగా చెయ్యి—చూడు! కథానాయకురాలు విచారంగా తన ఇంట్లో కిటికీలో కూచొని ఉందన్నమాట. ప్రియుడు దూరదేశాల్లో ఉన్నాడన్నమాట. ఇద్దరికీ కొంచెం చెడిపోయిందన్న మాట. అప్పుడు ఒక సన్యాసి ఇంటి పక్కవించి పోతూ. ఒక వేదాంతప్పాట పాడుకుంటూ పోతాడన్నమాట. తెలిసే?—

నేను తెలిపిందని ఒప్పుకొన్నాను. ఇంక పాట మీరు గమనించవలసింది ఏమిటంటే— ఆ పాటలో మాటలు, ఆ రాగం, ఆ వరస, అన్నీ అల్లా టక్కని సరిపోతాయి. ఏడవబోయే ముందులాగ ముఖం పెట్టాలన్నాడు మా డైరెక్టరు. అసలు విచారం కాదు మరీ, ఒప్పించవలసింది!"

కాంతారావు గొంతుక సవరించుకున్నాడు. ముఖం వింతగా పెట్టాడు. పాట పాడాడు :

"ఎవరికెవరు ఈ లోకములో
ఎంత బాధ ఈ జీవితము ॥ ఎవరి ॥
ఎవరో —ఓసీ— ప్రేయసుడనుకొని
ఎంత తపించెదవో మనసా
చివరకు నీకెవరూ లేరని
చింతల బొందెదవూ—ఉ.... ఊ.... ఉ... ॥ ఎవరి ॥

ప్రకాశం రాజు విరగబడి నవ్వారు.

"ఏం పాటరా బాబూ!"

"ఆ సంగీతమూ! అన్నీ అల్లా అతుక్కు పోవాలి!"

"ఎంత బాగా రాయొచ్చురా పాటలు"

"ఎంత బాగా పాడొచ్చురా పాటలు."

"ఎంత బాగా కట్టొచ్చురా సెట్లు!"

కాంతారావు లేచి చేతులు దులుపుకున్నాడు. నిలబడి తాపీగా అన్నాడు "ఇల్లాంటి ఫిల్ములు చెలామణీ అవుతున్నాయి. ఇంకోరకం ఏవీ లేక. మీకు నాకూ అనేక అద్భుతమైన ఊహలున్నాయి. అయితే ఏంలాభం? మనకింకా రోజురాలేదు

"మన రోజింక రాదేమో ననిపిస్తుంది.రా" అన్నాడు రాజు

"ఛీ నోరుముయ్యి నేనొక ప్లాను తయారు చేశాను. వచ్చే వేసవిలో మనమంతా ఫిల్ముకంపెనీలో వుంటాం ఎల్లాగా అని అడగకండి రాజు కవి

ప్రకాశం చిత్రకారుడు. కాంత గాయకుడు. నేనివేళ ఒక పరమ సత్యాన్ని కనిపెట్టాను."

రాజు. ప్రకాశం ఆశగా అడిగారు.

"ఏమిట్రా అది?"

"మనం అన్ని వుండి ఇల్లాయెందుకున్నామో తెలుసా? మనకి భయం ఎక్కువ. మన ఉద్యోగాలకి వెయ్యేళ్ళు ఆయుస్సుండాలి. ఇప్పుడు సినిమా తీసే వాళ్ళలో ఒక గొప్ప గుణముంది. వాళ్ళకి రేపటి సంగతి అక్కరలేదు. తెగింపుండాలిరా. దేనికన్నాను! నేనీనాః ఎక్స్‌ట్రా వేషం వేశాను అంటే తెగించానన్న మాట. ఇంక నిలబడ్డానన్నమాటే. మన డైరక్టరు నన్నా తరువాత మెచ్చుకున్నాడు. నేను బి. ఏ. నని తరువాత వాడితో ఎవరో అన్నారు.

"చాలా సంతోషించాడు. బి. ఏ కూడా నా పేరు పక్కని బి.ఎ. కుండా పేశెయ్య మన్నాడు. వాడు చెప్పినట్టు నాలుగు నెలలు నేన్ను వింటే తరువాత నేను చెప్పినట్టు వాడు చచ్చినట్లు వింటాడు ఓపిక పట్టలిగాని మన కంటే సమర్థుడెవడురా ?

మామూలుగా వాడితొ చెప్పకపోయావు.

తొందరాపడకండిరా అన్ని సవ్యంగా జరుగుతాయి, రాజు మీ ఆవిడకి తక్షణం రమ్మని వ్రాయి.

"రేప్పే వ్రాస్తాను."

"అయితే మనం ముగ్గురం విడిపోవాలి అన్నాడు" ప్రకాశం.

విడితావు అప్పుడు ముగ్గిరి ఆదాయం నాలుగు పెట్టి భాగిద్దం. అన్నాడు రాజు

"మీనర్వాకి పోదం పదండి ఈసంతోష సమయంలో ఇంట్లో కూర్చో వడం బాగలేదు." అన్నాడు కాంతారావు

"ఒరే ఈపది ఖర్చుపెట్టైస్తే ఇంటి అద్దో ?"

"ఒరే నాకు రంగులు కావలిరోయ్"

ఓరి చవటల్లారా! ఇప్పుడే ఇంతకష్టపడి బోధించాను మీకు రేపటి గురించి ఆలోచించవద్దని రండి ఆలస్యమయిపోయింది అప్పుడే కాంతరావు ఇద్దరిని బయటకు నెట్టి తలుపు వెయ్యబోతుంటే లోపలినుంచి దాసీ అరిచింది

" సామీ ! సామీ ! "

సరి, నువ్వింకా లోపలనే వున్నావా తొందరగా రా.

దాసీ చేతులు పైటకి తుడుచుకుంటూ గుమ్మం ఇవతల సిగ్గుపడుతు అనుమానిస్తూ నిలబడింది. కాంతారావు తాళంవేసి మెట్లు దిగబోతుంటే అడిగింది.

సామీ ! ఓరు రూపా కుదుంగో సామీ.

సరి సరి నువ్వెక్కడ కనిపెట్టవు ఈసంగతి సరేలే ఈవేళ కాంతారావుచేతికి ఎముకలేదు.

కాంతారావు దాసీకి రూపాయి యిచ్చి తక్కిన ఇద్దరితోటి మెట్లుదిగుతున్నాడూ రాజా చటుక్కున ఆగి అన్నాడు.

ఆ కథకు ఒక మాంచిప్లాటు దొరికిందిరా రేపురాసి ఆ వెంకట్రామయ్య మొహాన్ని పారేస్తే పదిహేనురూపాయలుఇస్తారు.

డబ్బు కావలంటే నాతో చెప్పండిరా ఇంకొసారి గుండు గియించుకుంటే ఇంకో పదిరూపాయలు.

ట్రాం ఎక్కుతూ ప్రకాశం రాజును అడిగాడు

"కథ ఏమిట్రా" ?

మన ముగ్గురి కథాను.

ఆంధ్రజ్యోతి మాసపత్రిక

చక్రపాణి సం॥ జులై 1946.